మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 93474 45050

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :57 ఎడిటర్: గొడిశాల సోమయ్య మంగళవారం 23-07-2024 పేజీలు :4 వెల : 2రూ



## ఢిల్లీలో సీఎం రేవంత్, మంత్రుల బృందం బిజీ బిజీ

# ఈ అంశాలే అజెండాగా పర్యటన


నమస్తే హైదరాబాద్ : అటు పాలనాపరమైన భేటీలు.. ఇటు పార్టీపరమైన భేటీలు.. మొత్తంగా ఢిల్లీ టూర్‌లో తెలంగాణ సీఎం రేవంత్ బిజీబిజీగా గడిపారు. హస్తినలో ముఖ్యమంత్రి సహా మంత్రుల బృందం చాలామందితే కలిసింది. ఢిల్లీ వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి.. వరుసగా కేంద్ర పెద్దలతో సమావేశమయ్యారు. కేంద్రమంత్రులను కలిసిన సీఎం రేవంత్ బృందం.. రాష్ట్రానికి రావాల్సిన నిధులు, బకాయిలపై చర్చించారు. జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌ను కలిసిన సీఎం రేవంత్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మూసీ ప్రక్షాళన కార్యక్రమాన్ని వివరించారు. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్‌కు, జాతీయ నదిపరిరక్షణ ప్రణాళిక కింద 10 వేల కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. జల్‌జీవన్ మిషన్ ద్వారా తెలంగాణకు నిధులు కోరిన ముఖ్యమంత్రి.. రాష్ట్రంలో పూర్తిస్థాయి తాగునీటి సరఫరాకు సహకరించాలని కోరారు. సహచర మంత్రులతో కలిసి పెట్రోలియం మంత్రి హర్దీప్ సింగ్‌ను కలిసిన సీఎం రేవంత్.. రాష్ట్రసర్కార్ అమలు చేస్తున్న 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా పథకానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఆయిల్ కంపెనీలకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి గ్యాస్ సబ్సిడీని ముందే చెల్లించేందుకు అంగీకరించాలని కోరారు. లేదంటే, 48గంటల్లో సబ్సిడీని లబ్దిదారుల ఖాతాల్లో జమచేయాలని విన్నవించారు ముఖ్యమంత్రి రేవంత్. పౌరసరఫరాల శాఖకు సంబంధించిన కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషితో భేటీ అయిన సీఎం రేవంత్ బృందం.. ధాన్యం సేకరణ, బియ్యం సరఫరాకు సంబంధించి రాష్ట్రానికి రావాల్సిన బకాయిలు చెల్లించాలని కోరింది. పీఎం గరీబ్ కళ్యాణ్ యోజన కింద రాష్ట్రం సరఫరా చేసిన బియ్యానికి డబ్బులివ్వాలనీ.. %చీఖీూా% బియ్యానికి సంబంధించిన బకాయిలు క్లియర్ చేయాలని విజ్ఞప్తి చేసింది. అటు పార్టీకి సంబంధించిన కీలక భేటీల్లోనూ పాల్గొన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ముందుగా ముఖ్యమంత్రి రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖర్జున్ ఖర్గేను కలిసిశారు. ఆ తరువాత అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంకలతోనూ భేటీ అయ్యారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీ ప్రక్రియను పార్టీ పెద్దలకు వివరించారు. వరంగల్‌లో నిర్వహించబోయే బహిరంగసభకు రావాల్సిందిగా కాంగ్రెస్ కీలక నేత ఎంపీ రాహుల్‌ను ఆహ్వానించారు. పీసీసీకి కొత్త అధ్యక్షుడి ఎంపికపైనా చర్చించినట్టు తెలుస్తోంది. ఒక దెబ్బకు రెండు పిట్టలన్నట్టు.. అటు పార్టీ అంశాలు, పాలనాపరమైన అంశాలే అజెండాగా ముఖ్యమంత్రి, మంత్రుల బృందం ఢిల్లీ పర్యటనలో వరుస భేటీలు నిర్వహించింది. మరి, ఈ భేటీల ఫలితం ఎలా ఉంటుందో చూడాలి.

## ఇక పద్మశ్రీ గ్రహీతలకు పింఛన్.. ఉత్తర్వులు జారీ



నమస్తే హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నారు! పద్మశ్రీ అవార్డులు ప్రకటంచగానే శిల్పరామం లో ఘనంగా సత్కరించిన విషయం విదితమే! ఇటీవలే పద్మశ్రీ గ్రహీతలకు ఒక్కొక్కరికి 25 లక్షలు నజరానా అందించగా, ప్రతి నెలా 25 వేల రూపాయలు పింఛనుకు సంబంధించి ఇవాళ జివో విడుదల చేశారు. ఇక నుంచి ప్రతి నెల 25 వేల రూపాయల గౌరవ పెన్షన్ అందుతుందని సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. కనుమరుగవుతున్న కళలను గుర్తించి, వాటిని భవిష్యత్తు తరాలకు అందించే కళాకారులను ప్రోత్సహించేందుకు సీయం రేంవత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. అందులో భాగంగా ఇటీవలే పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్న గడ్డం సమ్మయ్య, దాసరి కొండప్ప తదితరులకు ప్రతీ నెల25 వేల రూపాయల ప్రత్యేక పింఛన్ మంజూరు చేస్తూ జీవో జారీ చేసినట్లు వివరించారు. ఇక నుంచి సాంస్కృతిక శాఖ ద్వారా పింఛన్ డబ్బులు నేరుగా వారి ఖాతాల్లో జమ అవుతాయి.

## కవితకు బెయిల్ కష్టమేనా..



నమస్తే హైదరాబాద్ : ఢిల్లీ మద్యం పాలసీ కేసులో అరెస్ట్ అయిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత.. మరికొన్ని రోజులు తీహార్ జైలులోనే ఉండనున్నారు. ఇప్పటికే దాదాపు 4 నెలలుగా తీహార్ జైలులోనే ఉంటున్న కవిత.. తనకు డీఫాల్ట్ బెయిల్ ఇవ్వాలని వేసిన పిటిషన్‌పై విచారణను కోర్టు వాయిదా వేసింది. ఢిల్లీ లిక్కర్ పాలసీకి సంబంధించి సీబీఐ నమోదు చేసిన కేసులో డీఫాల్ట్ బెయిల్ ఇవ్వాలని కోరుతూ కవిత దాఖలు చేసిన పిటిషన్‌పై రౌస్ అవెన్యూ కోర్టు విచారణను ఆగస్టు 5 వ తేదీకి వాయిదా వేసింది. ఇక 2లో

## నేడే అసెంబ్లీ సమావేశాలు.. తొలిసారి ప్రతిపక్ష నేతగా కేసీఆర్ హాజరు..



నమస్తే హైదరాబాద్ : తెలంగాణ బడ్జెట్ సమావేశాలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హాజరుకాబోతున్నారు. ప్రతిపక్ష నేత హెూదాలో తొలిసారి అసెంబ్లీకి కేసీఆర్ హాజరుకాబోతున్నట్లు తెలుస్తోంది. తెలంగాణలో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరగనున్నాయి. జూలై 23 నుంచి ప్రారంభం కానున్న సమావేశాల్లో ముందుగా గవర్నర్ ప్రసంగం ఉండనుంది. జూలై 25న బడ్జెట్ ప్రవేశపెట్టనుంది సీఎం రేవంత్ సర్కార్. ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలు బిజీబిజీగా ఉన్నారు. 25న అసెంబ్లీకి హాజరై తెలంగాణ బడ్జెట్?ను ప్రవేశ పెట్టనున్నారు 2లో

## రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకం..

### కేంద్రమంత్రికి సీఎం రేవంత్ స్పెషల్ రిక్వెస్ట్



నమస్తే హైదరాబాద్ : తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు ప్రకటించిన తెలిసిందే. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని హామీ ఇవ్వగా.. అధికారంలోకి రాగానే పలు గ్యారంటీలను సీఎం రేవంత్ రెడ్డి అమలు చేశారు. అందులో రూ. 500కే గ్యాస్ సిలిండర్ పథకం కూడా ఒకటి. మహాలక్ష్మీ పథకంలో భాగంగా ఈ స్కీంను తెలంగాణలోని పేద ప్రజలకు అందిస్తున్నారు. ఈ పథకాన్ని పక్కాగా 2లో

## స్మిత సబర్వాల్ వ్యాఖ్యలపై బాలలత స్ట్రాంగ్ కౌంటర్



నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్, జూలై 22: సివిల్స్‌లో దివ్యాంగుల కోటా అవసరమా అంటూ సీనియర్ ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారాయి. స్మిత వ్యాఖ్యలను పలువురు తీవ్రంగా తప్పుబడుతున్నారు. తాజాగా... ప్రముఖ మోటివేటర్, సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమీ నిర్వాహకురాలు బాలలత స్పందిస్తూ స్మితపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగవైకల్యం ఉన్నవారి గురించి మాట్లాడటానికి స్మిత సబర్వాల్‌కు ఉన్న అర్హత ఏంటో చెప్పాలని ప్రశ్నించారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ..జ్యుడిషియరీ, పార్లమెంటరీ వ్యవస్థలు తీసుకునే నిర్ణయాలకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. 2లో

## తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం.. స్కూల్ సమయాల్లో మార్పులు..




నమస్తే హైదరాబాద్ : తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో పాఠశాలల పనివేళల్లో మార్పు చేసింది. ముఖ్యంగా హైస్కూల్ వేళల్లో మార్పులు చేసింది. ఇందులో భాగంగానే ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల సమయాలతో సమానంగా హైస్కూల్ వేళలను మారస్తూ ఉత్వర్వులు జారీ చేశారు. ఇకపై ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను ఉదయం 9.00 నుంచి సాయంత్రం 4.15ల వరకు పనివేళలు మార్పు 2లో

# కవితకు బెయిల్ కష్టమేనా..

ఈ ఢిల్లీ లిక్కర్ కేసుకు సంబంధించి.. అందులో కవిత పాత్రకు సంబంధించిన అభియోగాలతో కూడిన ఛార్జిషీట్‌ను.. సీబీఐ అధికారులు ఇప్పటికే ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో సమర్పించారు. తాజాగా ఆ ఛార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకుంటున్నట్లు ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు వెల్లడించింది. అంతేకాకుండా జులై 26 వ తేదీన కల్వకుంట్ల కవితను వర్చువల్‌గా కోర్టులో హాజరుపర్చాలని సీబీఐ అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ఇదే సమయంలో సీబీఐ దాఖలు చేసిన ఛార్జిషీట్‌కు సంబంధించిన కాపీలను నిందితుల తరఫు లాయర్లకు ఇవ్వాలని సీబీఐ అధికారులకు కోర్టు సూచించింది. ఈ కేసులో కల్వకుంట్ల కవిత సహా మరో నలుగురి పాత్రపై జూన్ 7 వ తేదీన సీబీఐ అధికారులు ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఇక సీబీఐ అధికారులు దాఖలు చేసిన ఛార్జిషీట్‌పై కోర్టులో కవిత తరఫు లాయర్లు సందేహాలు వ్యక్తం చేశారు. 60 రోజుల గడువులోపల సీబీఐ అధికారులు పూర్తి స్థాయి ఛార్జ్‌షీట్‌ను దాఖలు చేయడంలో విఫలం అయ్యారని ఇదివరకే జులై 8 వ తేదీన కవిత లాయర్లు పిటిషన్ వేసి వాదనలు వినిపించారు. అంతేకాకుండా కవితను సీబీఐ అధికారులు ఏప్రిల్ 11 వ తేదీన అక్రమంగా అరెస్టు చేశారని కోర్టుకు తెలిపారు. ఆ తర్వాత జూన్ 7 వ తేదీన అసంపూర్తిగా సీబీఐ కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేసిందని విన్నవించారు. ఇదే సమయంలో ఆ ఛార్జిషీట్‌లో తప్పులు ఉన్నాయని కోర్టు కూడా పేర్కొనడం గమనార్హం.

# రేపే అసెంబ్లీ సమావేశాలు.. తొలిసారి ప్రతిపక్ష నేతగా కేసీఆర్ హాజరు..

ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క. అదే రోజు అసెంబ్లీకి వెళ్లాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. దీనిపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. రేపు ఉదయం 11 గంటలకు అసెంబ్లీ సమావేశాలు ప్రారంభంకానున్న నేపథ్యంలో కేసీఆర్ అసెంబ్లీకి రానున్నారన్న వార్త రాష్ట్ర వ్యాప్తంగా ఆసక్తిని రేపింది. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కాగానే లాస్యనందిత మృతికి సభ్యులు సంతాపం తెలపనున్నారు.గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి చవిచూసిన బీఆర్ఎస్ ప్రతిపక్షపాత్రకు పరిమితమైంది. ఈ నేపథ్యంలోనే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కాలుకు తుంటి ఎముకకు శస్త్ర చికిత్స జరగడం, వైద్యులు విశ్రాంతి అవసరం అని చెప్పడంతో ఆయన లేకుండానే గత అసెంబ్లీ సమావేశాలు సాగాయి. కేటీఆర్, హరీష్ రావులే సభలో కాంగ్రెస్ పార్టీ సభ్యులను తమదైన శైలిలో మాటలతో ఎదుర్కొన్నారు. అయితే ఈసారి అసెంబ్లీ సమావేశాలు జరిగేసరికి దాదాపు చాలా మంది ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ పార్టీ మారి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ప్రస్తుతం బీఆర్ఎస్?కు ఎమ్మెల్యేల బలం కూడా తగ్గుతోంది. త్వరలో బీఆర్ఎస్సీఎల్పీని కాంగ్రెస్ లో విలీనం చేస్తామని చెబుతున్నారు కొందరు కాంగ్రెస్ నేతలు. ఈ నేపథ్యంలో అన్నీతానై తిరిగి పార్టీకి పూర్వవైభవం తీసుకు వచ్చేందుకు అసెంబ్లీనే వేదిక చేసుకోనున్నారు కేసీఆర్ అని అంటున్నారు పార్టీ శ్రేణులు. మరి కేసీఆర్ రాకతో అసెంబ్లీ సమావేశాలు ఎలా సాగుతాయో అన్న ఉత్కంఠ చాలా మందిలో నెలకొంది.

## రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకం.. కేంద్రమంత్రికి సీఎం రేవంత్ స్పెషల్ రిక్వెస్ట్

అమలు చేసేందుకు ప్రత్యేక దృష్టి సారించిన సీఎం రేవంత్ రెడ్డి నేడు కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల శాఖ మంత్రి హరిదీప్ సింగ్ పూరిని కలిశారు. ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి మంత్రితో భేటీ అయ్యారు.తెలంగాణలో ప్రభుత్వం మహాలక్ష్మీ పథకంలో భాగంగా రాయితీపై రూ. 500లకే గ్యాస్ సిలిండర్ అందజేస్తున్న విషయాన్ని కేంద్ర మంత్రికి వివరించారు. ప్రభుత్వం పక్కా అమలు చేసేందుకు కేంద్రం సహకారం కోరారు. గ్యాస్ సిలిండర్ కోసం ప్రభుత్వం వినియోగదారులకు అందిస్తున్న రాయితీని ముందుగానే ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలకు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని రేవంత్ విజ్ఞప్తి చేశారు. సీఎం రేవంత్ చేసిన స్పెషల్ రిక్వెస్ట్‌కు కేంద్రమంత్రి పూరి సానుకూలంగా స్పందించారు. ఈ విషయంపై చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం.. స్కూల్ సమయాల్లో మార్పులు..

చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఇక రాష్ట్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఇప్పటి వరకు పనివేళలు ఉదయం 9.30 నుంచి సాయంత్రం 4.45గా ఉండేవి. అయితే తాజాగా ఈ సమయాన్ని ఉదయం 9.00 నుంచి సాయంత్రం 4.15 వరకు మారుస్తూ విద్యాశాఖ నిర్ణయం తీసుకుంది. ఇక హైదరాబాద్ విషయానికొస్తే మాత్రం జంట నగరాల్లో యథావిధిగా ఉదయం 8.45 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పాఠశాలల నిర్వహణ కొనసాగనున్నట్లు విద్యాశాఖ స్పష్టం చేసింది. హైదరాబాద్, సికింద్రాబాద్‌లో సాయంత్రం ట్రాఫిక్ ఎక్కువగా ఉండడం కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నారు.

అంగన్వాడీల్లోనూ మార్పులు..

ఇదిలా ఉంటే విద్యావ్యవస్థల్లోనూ పలు మార్పులు చేసే దిశగా తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ముఖ్యంగా అంగన్వాడీలను మరింత తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నారు. ప్లే స్కూల్స్‌తో తరహాలో అంగన్వాడీలను తీర్చిదిద్దనున్నారు. అంగన్వాడీల్లోనే బోధన అందించనున్నారు. ఇందులో భాగంగానే అంగన్వాడీలో ఒక టీచర్‌ను నియమించే ఆలోచనలో తెలంగాణ ప్రభుత్వం ఉందని తెలుస్తోంది. ఇక వచ్చే మూడేళ్లలో ప్రభుత్వ పాఠశాలలను మరింత పటిష్టం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. విద్యా వ్యవస్థ బలోపేతం లక్ష్యంగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లపై సమీక్ష నిర్వహించిన రేవంత్ రెడ్డి.. సెమీ రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. సొంత గ్రామాల్లోనే విద్యార్థులు చదువుకునేలా వీలు కల్పించాలని తెలిపారు.

## స్మిత సబర్వాల్ వ్యాఖ్యలపై బాలలత స్ట్రాంగ్ కౌంటర్

అసలు ఫీల్డ్‌లో పరిగెత్తుతూ స్మిత సబర్వాల్ ఎంతకాలం పనిచేశారని నిలదీశారు. వివక్షకు గురవుతున్న వికలాంగులను స్మిత సబర్వాల్ మాటలు మరింత కుంగదీశాయన్నారు. సీఎం అయ్యాక రేవంత్ రెడ్డి మొదట అపాయింట్‌మెంట్ వికలాంగులకి ఇచ్చారని గుర్తు చేశారు. స్మిత తన మాటలు వ్యక్తిగతంగా మాట్లాడుతున్నారా? లేక ప్రభుత్వం తరఫున మాట్లాడుతున్నారా అనేది తెల్చాలన్నారు.

## బోడుప్పల్ మేయర్, డిప్యూటీ మేయర్ నీ సన్మానించిన చిన్నం బీరప్ప కురుమ..





బోడుప్పల్ (నమస్తే హైదరాబాద్ ):బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన మేయర్ గా ఎన్నికైన తోటకూర అజయ్ యాదవ్ ని మరియు డిప్యూటీ మేయర్ గా ఎన్నికైన కొత్త స్రవంతి కిశోర్ గౌడ్ గార్లను ఈస్ట్ బోడుప్పల్ కురుమ సంఘం అధ్యక్షుడు చిన్నం బీరప్ప కురుమ %ఁ% ప్రధాన కార్యదర్శి కెమిడి రమేష్ కురుమ ఆధ్వర్యంలో శాలువా కప్పి వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ బోడుప్పల్ కురుమ సంఘం సభ్యులు గొరిగె నరసింహ కురుమ , ఆసర్ల బీరప్ప కురుమ , కొడే రమేష్ కురుమ, కొడె సంజీవ కురుమ ,కెమిడి శ్రీశైలం కురుమ, బండ్రు ఆంజనేయులు కురుమ, రేగు శేఖర్ కురుమ, దావర యాదగిరి కురుమ స%శీ%కరి విటల్ కురుమ, చిర్ర రాజు కురుమ ,ఎనికేపల్లి యాదగిరి కురుమ, దయ్యాల సంతోష్ కురుమ బిదని సిద్దులు కురుమ, కుల పెద్దలు హాజరైనారు.

# హెచ్సీయూను సందర్శించిన సౌత్ ఆఫ్రికా బృందం



నమస్తే హైదరాబాద్, శేర్లింగంపల్లి న్యూస్ : భారత్ ఆఫ్రికాల మధ్య చిరుధాన్యాల ఉత్పత్తిని ప్రోత్సహించేందుకు సత్సంబంధాలను కొనసాగించేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నట్లు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ బీజే రావు అన్నారు. సోమవారం గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీని సౌత్ ఆఫ్రికా దర్బన్లోని వాజులు-నాటల్ యూనివర్సిటీ సైన్స్ అండ్ ఇన్నోవేషన్- నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ (డీఎస్ఐ ఎన్ఆర్ఎఫ్) సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ ఇన్ ఇండిజీనియస్ నాలెడ్జ్ సిస్టమ్స్ (సిఐకెఎస్) విభాగం ఆధ్యాపక బృందం సందర్శించింది. ఇరు దేశాల మధ్య చిరు ధాన్యాల ఉత్పత్తిని పెంపొందించేందుకు సత్సంబంధాలను కొనసాగించేలా చర్యలు తీసుకోకున్నట్లు ప్రొఫెసర్ బీజే రావు తెలిపారు. సౌత్ ఆఫ్రికా నుంచి విచ్చేసిన బృందంలో ప్రొఫెసర్ వివియన్ ఓజోంగ్, ప్రొఫెసర్ హాసన్ కయా, ప్రొఫెసర్ యోనహో సెలెటి, డాక్టర్ మయశ్రీ చినసామీ, తేజ్ మొథెబెలు ఉన్నారు.

# తాళ్ల పద్మావతి ఇంజినీరింగ్ కళాశాలలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ల్యాబ్ ప్రారంభోత్సవం






నమస్తే హైదరాబాద్ హనుమకొండ ప్రతినిధి కాజీపేట్ మండలంలోని సోమిడిలో తాళ్ల పద్మావతి గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ ఛైర్మన్ శ్రీ తాళ్ల మల్లేశం ఆ "టాస్క్" మార్గదర్శకత్వంలో "%ఁ ఖ జూ ×ఱఅఱ%", "%ఔతీవ బఱఅఱ%", "%వఎఐ అవ్%" ద్వారా పూర్తిగా స్పాన్సర్ చేయబడిన ఇరవై లక్షలకు పైగా విలువైన డేటా అనలిటిక్స్ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ల్యాబ్‌ను ప్రారంభించారు. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ల్యాబ్‌ను ఏర్పాటు చేసినందుకు మరియు ఈ ప్రాయోజిత ల్యాబ్‌ను పొందిన తెలంగాణలోని కేవలం 16 కాలేజీలలో ఒకటిగా మా తాళ్ల పద్మావతి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌ని ఎంపిక చేసినందుకు స్పాన్సర్‌లందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ ల్యాబ్ స్థాపన కేవలం ల్యాబ్ ఇన్‌స్టాలేషన్‌ను మాత్రమే కాకుండా అన్ని సంవత్సరాల ఇంజనీరింగ్‌ను కవర్ చేస్తూ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇస్తుంది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు డాక్టర్ తాళ్ల వంశీ-చైతన్య, ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ వేలు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ విజయలక్ష్మి, డీన్ డాక్టర్ శ్రీనివాస్ రావు, టాస్క్ రీజనల్ కోఆర్డినేటర్ రామకృష్ణ, శిక్షణ కార్యక్రమ మార్గదర్శకులు పవన్ సాయి, మానిక్ దేవ్, టీపీఓ అజిత్ కుమార్, సిబ్బంది మరియు విద్యార్థులు.

# అన్ని కుల సంఘాల అభ్యున్నతికి కృషి

## శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్





నమస్తే హైదరాబాద్ (శేరిలింగంపల్లి ) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని అన్ని కుల సంఘాల అభ్యున్నతికి కృషి చేస్తామని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు.సోమవారం శేరిలింగంపల్లి ఆర్యవైశ్య సంఘం సభ్యులు జగదీశ్వర్ గౌడ్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘం భవన నిర్మాణానికి స్థలాన్ని ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వాన్ని ఒప్పించాలని జగదీశ్వర్ గౌడ్ ను విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ స్థలం ఎక్కడైనా ఉంటే పరిశీలించి ప్రభుత్వం తరపున చర్యలు తీసుకుంటామని,తనవంతు సహాయ సహకారాలు ఎల్లపుడు ఉంటాయని హామీ ఇచ్చారు. పేద విద్యార్థుల చదువు కోసం ప్రభుత్వం స్కాలర్‌షిప్, ఫీజు రీయంబర్స్‌మెంట్,విదేశాల్లో చదువుకు 20 లక్షల రూపాయలను అందిస్తోందని గుర్తుచేశారు. సమాజం కోసం,సామాజిక సేవలో ఎల్లప్పుడూ ఆర్య వైశ్య సంఘం సభ్యులు ముందుంటారని కొనియాడారు. అనంతరం సంఘం సభ్యులు జగదీశ్వర్ గౌడ్ ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ గుప్త,బచ్చు రాజు,వెంకటేష్ గుప్త,సందీప్,విష్ణు,ప్రభాకర్,వజ్ర లింగ గుప్త,పరమేష్ గుప్త,సత్యనారాయణ,శ్రీనివాస్ గుప్త,ప్రవీణ్ గుప్త,అశోక్ గుప్త,శ్రీధర్ బాబు గుప్త తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలి ..

జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డి



నమస్తే హైదరాబాద్,(శేరిలింగంపల్లి న్యూస్) : అక్రమ నిర్మాణం చేపట్టేవారు ఎంతటి వారైనా ఎట్టి పరిస్థితులలో ఉపేక్షించవద్దని వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో ఆయా శాఖల అధికారులతో జెడ్ సి సమీక్ష సమావేశం నిర్వహించారు. పట్టణ ప్రణాళిక విభాగం పారిశుధ్యం సహా వర్షాకాలం నేపథ్యంలో వీటిపై పర్యవేక్షణ చర్యలకు సర్కిల్ కు ఒకటి చొప్పున బృందాన్ని నియమిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ మాట్లాడుతూ అనుమతులకు భిన్నంగా నిర్మించే అక్రమ నిర్మాణాలను నేల కూల్చాలని ఆదేశించారు .సర్కిల్ కు నియమించే బృందాలు ఎప్పటికప్పుడు వీటిపై తగు పర్యవేక్షణ చేపట్టాలని నిబంధనలను ఉల్లంఘించే వారు ఎంతటి వారైనా ఉపేక్షించవద్దని స్పష్టం చేశారు ..కోర్టు కేసులకు సంబంధించి ఎప్పటికప్పుడు పత్రాలను సమర్పించాలని, వేగవంతంగా చర్యలు తీసుకునేలా అధికారులు కృషి చేయాలని స్పష్టం చేశారు. పారిశుధ్య నిర్వహణ పనులను మరింత పటిష్టంగా చేపట్టాలని ఎప్పటికప్పుడు చెత్త ..ఇతర వ్యర్థాలను తొలగించాలని ఆదేశించారు. మాల్స్ సినిమా హాల్స్‌లో పార్కింగ్ ఫీజులను వసూలు చేసే విషయంపై అధికారులు పర్యవేక్షణ చేపట్టాలని ...వాటిల్లో విక్రయించే తిను బండారాను నాణ్యతను పరిశీలించాలని జెడ్ సి ఉపేందర్ రెడ్డి ఆదేశించారు. అధికారులు సమన్వయంతో పని చేయడం ద్వారా అత్యుత్తమ స్థానంలో నిలబెట్టాలని సూచించారు.

# గ్రామాలలో పారిశుద్ధ్య పనులను వెంటనే చేపట్టాలి

## పేర్ల నాగయ్య సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కమిటీ సభ్యులు



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి జులై 22: మండల పరిధిలోని గ్రామాలలో వెంటనే పారిశుధ్య పనులు చేపట్టాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కమిటీ సభ్యులు పేర్ల నాగయ్య అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో భీంసింగ్ కి ఒక వినతిపత్రం అందజేసిన అనంతరం,ఆయన మాట్లాడుతూ, వర్షాకాలం ప్రారంభమై నెల రోజులు దాటిందని గత వారం రోజుల నుండి ఎడతెరిపి లేని ముసురు వలన గ్రామాలలో పారిశుధ్యం లోపించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కడ చూసినా దోమలతో కూడిన బురద నీటి గుంటలు, దెబ్బతిన్న డ్రైనేజీ వ్యవస్థ, పగుళ్ళు వారిన నీటి పైపులు తదితర సమస్యలతో గ్రామీణ వాతావరణం పూర్తిగా దెబ్బ తిన్నదని అన్నారు. దోమలు కుట్టడం వలన మలేరియా డెంగ్యూ ఫైలేరియా లాంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వెంటనే దోమల నివారణ చర్యలు చేపట్టాలని, గ్రామాల్లో ఆరోగ్య క్యాంపులు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా పగిలిన పైపుల నుండి నీరు లీకేజీ వలన మంచినీటిలోకి బురద నీరు ప్రవేశించి, అది తాగిన ప్రజలు డయోరియా లాంటి వ్యాధుల బారిన పడే అవకాశం ఉందన్నారు. అందుకని ప్రభుత్వాలు వెంటనే మేల్కొని గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని గ్రామాలలో పారిశుధ్య పనులు చేయుటకు ప్రభుత్వం అప్రమత్తం కావాలని డిమాండ్ చేశారు. వాటర్ మరియు శానిటైజేషన్ శాఖ, ఆరోగ్య శాఖలను గ్రామాలలోకి పంపించి ప్రజల ఆరోగ్యం కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలకు ఆరోగ్య విషయంలోఎలాంటి అసౌకర్యం జరిగిన మా పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కన్వీనర్ గొడ్డలి నర్సన్న, ఐ ఎఫ్ టి యు నాయకులు పెరుమాళ్ళ భాస్కర్, కొండగడుపుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వరి నాటే యంత్రముతో.... రైతులకు మేలు

- కూలీల బాధ పోయిందంటున్న రైతులు... ఎకరాకు 4000 ఖర్చు
- కూలీలయితే ఎకరాకు.... 8000 రూపాయలు ఖర్చు



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి జులై 22 : తుంగతుర్తి మండలంలోని రైతులు ఖరీఫ్ సీజన్లో సరికొత్త వరి నాటు యంత్రముతో భిన్న పద్ధతిలో మొదటగా వరి విత్తనాల ఎకరాకు 15 కేజీలు సేకరించి, మల్ల లో ప్రత్యేకంగా జాబు కాగితాల పై నారుమడి చేసి, వరి నారు తయారు చేసుకుని అనంతరం పెద్ద పెద్ద మడులుగా తయారు చేసుకుని వరి నారును వరి నాటి యంత్రము యాజమాన్యం వారే ముందస్తుగా ట్రేలు ఇచ్చి ట్రేలు నాటును పెట్టుకుని, నాటు యంత్రములు ఫిక్స్ చేసుకొని మల్ల లో ట్రాక్టర్ ద్వారా నాటు వేస్తున్నారు. దీనితో రైతుకి కేవలం ఎకరాకు 4000 రూపాయలు మాత్రమే ఖర్చు అవుతుందని రైతు ముత్యాల వెంకన్న తెలిపారు. గతంలో ఎకరాకు 5000 రూపాయలు నాటు కట్టు నారపీకినందుకు 2,000 నారు మల్లెలకి మోసినందుకు 1500 రూపాయలు, సాయంత్రం పని ముగియగానే కూలీల కోసం కూల్ డ్రింకులు మరియు అదనంగా రవాణా ఖర్చు తో సుమారు ఎనిమిది వేల రూపాయలు ఖర్చవుతుందని, ప్రస్తుతం కేవలం ఎకరాకు 4000 రూపాయలతో పూర్తిగా నారు వేసి వెళ్ళిపోతున్నట్టు తెలిపారు. వరి నాటు వేసే యంత్రముతో ప్రతి రైతుకు ఎకరాకు 4000 రూపాయలు మిగులుతుందని, ప్రతి రైతుకు లాభాదాయకంగా ఉంటుందని తెలిపారు.

# ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో నిరసన

–ఓబిసి డిక్లరేషన్ ప్రకటించాలి



నమస్తే హైదరాబాద్ ( పాలకుర్తి ప్రతినిధి):భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు సోమవారం రోజు పాలకుర్తి మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు మామిండ్ల వెంకన్న ఆధ్వర్యంలో ఓబిసి డిక్లరేషన్ ప్రకటిస్తానని మాట ఇచ్చినటువంటి సీఎం రేవంత్ రెడ్డి వెంటనే ఆ యొక్క హామీని నెరవేర్చాలని తహసీల్దార్ కార్యాలయం లో తహసీల్దార్ కి మెమొరండం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా మండల అధ్యక్షుడు దుంపల సంపత్, జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్ జిల్లా నాయకులు కమ్మగాని శ్రీకాంత్ హాజరైనారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వంలోకి వచ్చిన ఆరు నెలల లోపే కులగణన చేసి బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా బీసీలకు రిజర్వేషన్లు పెంచుతామన్నారు. స్థానిక సంస్థల్లో ప్రస్తుతం ఉన్న బీసీ రిజర్వేషన్లు 23 శాతం నుండి 42 శాతానికి పెంచుతామని హామీ ఇచ్చారు.ప్రభుత్వ సివిల్ కన్స్ట్రక్షన్స్, మెయింటెనెన్స్ కాంట్రాక్టులలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామన్నారు.బీసీ సబ్ ప్లాన్ కు తగిన నిధులు మంజూరు చేసేందుకు మొదటి అసెంబ్లీ సెషన్ లోనే చట్టబద్ధమైన హోదాతో జ్యోతిరావు పూలే బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటుచేసి ఏడాదికి 20వేల కోట్ల రూపాయల చొప్పున ఐదేళ్లలో లక్ష కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చి 8 నెలలు గడుస్తున్న నిధుల విషయం పైన ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఎంబీసీ కులాలకు ప్రత్యేక సంక్షేమ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయలేదని వారన్నారు వీటన్నిటిని వెంటనే అమలు చేయకుంటే ఉద్యమం ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శులు పెనుగొండ సోమేశ్వర్, వేల్పుల దేవరాజ్, పట్టణ అధ్యక్షులు పబ్బ సంతోష్, మండల ఉపాధ్యక్షులు కాసోజ్ సమ్మయ్య చారీ, కార్యదర్శి గణగాని రాజు, దళిత మోర్చా మండల అధ్యక్షులు కోడిశాల యాదగిరి, ఎస్టీ మోర్చా అధ్యక్షులు లకావత్ రవి, మండల కార్యవర్గ సభ్యులు చల్ల వినయ్, బీజేవైఎం నాయకులు బత్తోజు శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నగర్ బస్తీలో పలారం బండి, తొట్టెల ఊరేగింపు



నమస్తే హైదరాబాద్. శేరిలింగంపల్లి : ఆషాడ మాసం బోనాల పండుగను పురస్కరించుకొని రాజేంద్రనగర్ సర్కిల్ మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని వినాయక నగర్ బస్తీలో బండ శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో పలారం బండి, తొట్టెల ఊరేగింపు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. తోటల ఊరేగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, కార్పొరేటర్ తోకల శ్రీనివాసరెడ్డి, టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పటోళ్ల కార్తీక్ రెడ్డి పలువురు నేతలు పాల్గొన్నారు. అనంతరం నేతలు మాట్లాడుతూ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీక అని, ప్రతి సంవత్సరం బోనాల పండుగను ప్రజలు భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరుపుకుంటున్నారని తెలిపారు. ఈ సంవత్సరం కూడా వర్షాలు కురవాలని అమ్మవారిని వేడుకున్నట్లుగా తెలిపారు.

# బాధిత కుటుంబానికి అండగా ఎన్ఆర్ఐ వల్లపురెడ్డి రాంరెడ్డి



ధర్మసాగర్ (నమస్తే హైదరాబాద్): ధర్మసాగర్ నారాయణగిరి గ్రామానికి చెందిన వక్కల వెంకట స్వామి( చిట్టి బాబు) భార్య బుజ్జమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారికి కుటుంబానికి అదే గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ వల్లపురెడ్డి రాం రెడ్డి అండగా నిలిచారు. ఆమె మృతి పట్ల తీవ్ర ద్రిగ్బంది చెందారు. వెంటనే వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. సోమవారం రామన్న యువసేన సభ్యుల ద్వారా మృతురాలి కుటుంబ సభ్యులకు రూ.5వేల ఆర్థిక సాయం అందించారు. ఈమేరకు రామన్న యువసేన సభ్యులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ పుట్ట కుమార్ కడియం యువసేన అధ్యక్షుడు గంటే కృష్ణ, మడి కంటి వెంకన్న, వక్కల శ్రీనివాస్, వక్కల వీరన్న ,వక్కల కరుణాకర్ ,భాష బోయిన రాజు ,మజ్జిగ లింగం ,వల్లపు రెడ్డి సందీప్ ,గంటే చంద్రమోహన్, మజ్జిగ సంపత్ ,బండి బిక్షపతి ,వక్కల రాము ,వక్కల మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు

# తుంగతుర్తి లో ఘనంగా మహాకవి దాశరథి కృష్ణమాచార్యులు జయంతి వేడుకలు



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి జులై 22: తుంగతుర్తి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మహాకవి దాశరథి కృష్ణమాచార్యులు జయంతి వేడుకలను తాటికొండ సీతయ్య ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. నిజాం ప్రభువును ఎదిరిస్తూ అనేక పోరాటాలు చేసి రచనలు రచించారని, నా తెలంగాణ కోటి రతనాల వీణ అని గర్వంగా ప్రకటించి ఈనాటి ఉద్యమానికి ప్రేరణనందించిన మహనీయుడని కొనియాడారు. దాశరథి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, పట్టణ అధ్యక్షుడు గోపగాని శ్రీనివాస్ గౌడ్, బొంకూరి శ్యామ్, లకావత్ యాకు నాయక్, తడకమళ్ల రవికుమార్, మల్లెపాక వెంకన్న, గునిగంటి సంతోష్ గౌడ్, కొండగడుపుల వెంకటేష్, బొజ్జ సాయికిరణ్, గోపగాని వెంకన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాదాయ శాఖ భూములలో అక్రమ నిర్మాణాలపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం: ఈవో భాగ్యలక్ష్మి




ఘట్కేసర్ జూలై 22 (నమస్తే హైదరాబాద్)మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండలం లోని వెంకటాపురం గ్రామ పంచాయతీ పరిధి లోని శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం దేవాదాయ ధర్మాదాయ శాఖ కు సంబంధించిన భూములు ఉన్నాయి ఉన్న భూములలో ఎలాంటి క్రయవిక్రయాలు జరపరాదని, అక్రమ నిర్మాణాలు చేపట్టరాదని, ఏ విధమైన కట్టడాలు చేయకూడదని, అలా చేసినట్టయితే చట్టరీత్యా శిక్ష అర్హులు అవుతారని నిర్మాణాల కోసం ఎవరికైనా డబ్బులు ఇచ్చినట్టయితే దేవస్థానంకు, దేవస్థానం ఈవో కు ఎలాంటి సంబంధం ఉండదని ఆలయ ఈవో భాగ్యలక్ష్మి మీడియా ద్వారా తెలియపరిచారు. దేవాలయానికి సంబంధించిన భూములలో ఎలాంటి అక్రమాలు నిర్మాణాలు చేపట్టినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు.

## అర్హులైన రైతులందరికీ రుణాలు ఇవ్వాలి

### –అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పింకేష్ కుమార్



నమస్తే హైదరాబాద్ ( పాలకుర్తి ప్రతినిధి):అర్హులైన రైతులకు రుణాలు ఇవ్వాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పింకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు.సోమవారం పాలకుర్తి మండలంలో సందర్శించి బొమ్మెర గ్రామంలో అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పాలకుర్తి మండల కేంద్రంలో ఏపీజీవీబీ బ్యాంకులో రైతు రుణ మాఫీ ప్రక్రియ ఎంపీడీవో కార్యాలయంలోని ప్రజా పాలన సేవా కేంద్రంల పనితీరును సందర్శించి పరిశీలించారు.తొలుత తొర్రూరు, బొమ్మెర గ్రామాల లోని పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చేపడుతున్న అభివృద్ధి పనులను సందర్శించి పరిశీలించారు పనులను నాణ్యతతో చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.అనంతరం పాలకుర్తి మండల కేంద్రం లోని గ్రామీణ వికాస బ్యాంకు ను సందర్శించి బ్యాంకు అధికారుల తో మాట్లాడారు. పంట రుణాల రుణమాఫీ ప్రక్రియను సజావుగా నిర్వహించాలన్నారు.రైతులను ఇబ్బంది పెట్టరాదని సమస్యలు ఉంటేపరిష్కరించాలని, పరిష్కారం కాని వాటిని తమ దృష్టికి తేవాలన్నారు.అదే మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజా పాలన సేవా కేంద్రాన్ని సందర్శించారు. లబ్ధిదారుల దరఖాస్తులలో పొరపాట్లు సవరించి పథకాలు వర్తించేలా అధికారులు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నరహరి చిత్రపటానికి నివాళు లర్పించిన నల్ల శ్రీరాములు.



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు. దేవరుప్పుల మండలంలోని రామరాజు పల్లి గ్రామానికి చెందిన పేలి వెల్లి నరహరి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా సోమవారం విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు నరహరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వెల్లి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలోని, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎనుముల నాగరాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోటకూరి పాండు కృష్ణ యాదవ్, మాజీ సర్పంచ్ రెడ్డి రాజుల రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## "కామారెడ్డి డిక్లరేషన్" ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్వో కు వినతి పత్రాన్ని అందజేసిన ఓబిసి మోర్చ నాయకులు.

ఘట్కేసర్ జూలై 22 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండలంలోని భారతీయ జనతా పార్టీ ఘట్కేసర్ ఉమ్మడి మండల ఆద్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం వద్ద నిర్వహించిన ఓబిసి మోర్చ నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ హాజరై రేవంత్ రెడ్డి సర్కార్ బిసిలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో పోచారం మున్సిపల్ ఓబిసి మోర్చ అధ్యక్షులు కృష్ణ గౌడ్,జిల్లా అధ్యక్షులు విక్రమ్ రెడ్డి,జిల్లా ఓబిసి మోర్చ అధ్యక్షులు మహేందర్ యాదవ్, రాష్ట్ర నాయకులు గోంగళ్ళ మహేష్,గుండ్ల ఆంజనేయులు,శ్రీరాములు,బస్వ, రాజు గౌడ్, మరియు ఉమ్మడి మండల బిజెపి అధ్యక్షులు సురేష్ నాయక్,హనుమాన్, పోచారం మున్సిపల్ నాయకులు సత్యనారాయణ రెడ్డి,శివ నాయక్,రావుల శ్రీకాంత్ గోంగళ్ళ బాలేష్,అశోక్,అజయ్,గుండె నరేష్,అనిల్, కార్యకర్తలు పాల్గొన్నారు



## మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని "ప్రజావాణి"లో తుంగతుర్తి రవి ఫిర్యాదు

- తక్షణమే విద్యుత్,డ్రైనేజీ,రోడ్ల సమస్యలు తీర్చాలి
- పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, తుంగతుర్తి రవి



మేడిపల్లి (నమస్తే హైదరాబాద్): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని డివిజన్లో నెలకొన్న,డ్రైనేజీ రోడ్లు, విద్యుత్, దోమల నివారణ,మొదలైన సమస్యలను పరిష్కరించాలని పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో ప్రజావాణిలో మున్సిపల్ ఏఈ మరియు డిఈ గారికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ గత రెండు మూడు రోజులుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పలు డ్రైనేజీలు పొంగడం, పలు కాలనీలలో లో వోల్టేజ్ విద్యుత్ సమస్యలు, వర్షాలకు కాలనీల రోడ్లు పూర్తిగా గుంతలు పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే యుద్ధ ప్రాతిపదికన రోడ్ల మరమ్మత్తులు,విద్యుత్ సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ ఏఈ గారికి, డిఈ గారి కి ప్రజావాణిలో ఫిర్యాదు చేశామని తుంగతుర్తి రవి అన్నారు. అలాగే కార్పొరేషన్ వ్యాప్తంగా ఉన్న దోమల బెడద వలన ప్రజలు ఎలాంటి అనారోగ్య పరిస్థితులకు గురి కాకుండా రోజూ ఫాగ్గింగ్ చేయాలనీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు శ్రీలత భద్రునాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు యాసారం నగేష్, ఎండీ మజర్, అమర్నాథ్,పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, పలు కాలనీల అధ్యక్షులు, కాలనీల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సిపిని మర్యాదపూర్వకంగా కలిసిన దేవరుప్పుల నూతన ఎస్.ఐ



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్ )దేవరుప్పుల పోలీస్ స్టేషన్ నూతన ఎస్.ఐగా బాధ్యతలు చేపట్టిన సృజన్ కుమార్ సోమవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాను మర్యాదపూర్వకంగా కలుసుకొని మొక్కను అందజేశారు. నిజాయితీ విధులు నిర్వహిస్తూ ప్రజలకు సేవలందించాలని పోలీస్ కమిషనర్ నూతన ఎస్. ఐ కు సూచించారు.

## తుమ్మ రాజిరెడ్డిని పరామర్శించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు



దేవరుప్పుల ( నమస్తే హైదరాబాద్) పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామానికి చెందిన తుమ్మ రాజిరెడ్డి ఇటీవల అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న సంగతి తెలుసుకొని ఎల్ ఓ సి ఇప్పించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి వారికి ధన్యవాదాలు తెలిపిన తుమ్మ రాజిరెడ్డి. వారి ఇంటి దగ్గరికి వెళ్లి పరామర్శించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, మండల బీసీ సెల్ అధ్యక్షుడు కాడబోయిన గణేష్, రెడ్డి రాజుల రమేష్, తోటకూరి పాండు కృష్ణ యాదవ్, బోనగిరి యాక స్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు

## అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పర్యవేక్షించిన అడిషనల్ కలెక్టర్



నమస్తే హైదరాబాద్ (పాలకుర్తి ప్రతినిధి): సోమవారం రోజు మధ్యాహ్నం జిల్లా పరిషత్ హై స్కూల్ తొర్రూర్, బొమ్మెర అమ్మ ఆదర్శ పాఠశాల్లో జరుగుతున్న పనులను పర్యవేక్షించి తొందరగా పూర్తి చేయాలని ఆదేశించిన అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ పింకేష్ కుమార్. వీరితోపాటు జిల్లా విద్యాశాఖ అధికారి రాము , ఎంపీడీవో ఎంఎన్ఓ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పసునూరి ఎల్లమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన నల్ల శ్రీరాములు



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామంలోని ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పసునూరి ఎల్లమ్మ సోమవారం విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు పసునూరి ఎల్లమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలోని. కాసారపు ధర్మారెడ్డి, తోటకూరి పాండు కృష్ణ యాదవ్ , మాజీ సర్పంచ్ రెడ్డి రాజుల రమేష్ , బోనగిరి యాకస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు,తదితరులు, పాల్గొన్నారు,

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9347445050,RNI APTEL/2012/45237..